శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి భేటీ

-ఉపాధ్యాయ సమస్యల సాధనకు ముఖ్యమంత్రి సానుకూల స్పందన

-వరుస భేటీలతో ఎన్నికల హామీల అమలుకు కార్యరూపం

-ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడి



**నెల్లూరు,మార్చి20 ప్రభాతవార్త-విద్య** తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికైన మెదటి వారంలోనే రెండవసారి ముఖ్యమంత్రిని కలిసి ఉపాధ్యాయ సమస్యల సాధనకు కృసిచేయ్యాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు తాము ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఇచ్చిన ప్రధాన మైన హామీలు ప్రభత్వు మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ సెలవులు పెంచడం, ప్రయివేట్ విద్యాసంస్థల గుర్తింపు వ్యవధిని పెంచు అంశాలను ముఖ్యమం త్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే ఉన్నతాధికారులకు ఆదేశాలకు కూడా ఇవ్వటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవ్స్ కేవలం 60రోజులు మాత్రమే ఉండేవని, వాటిని ఆశిశువుకు 18 సంవత్సరాల వయస్సు వచ్చేలోపు మాత్రమే వాడుకునే వీలు ఉండేదన్నారు. ఈ సెలవులను ఏకంగా 180 పెంచుతూ వీటిని వారు సర్వీసు కాలంలో ఎప్పుడైనా వాడుకునేలా వీలును కల్పిచంటం జరిగిందన్నారు. అలాగే ప్రయివేట్ విద్యాసంస్థల గుర్తింపు ప్రస్తుతం 3 సంవత్సరాలకు ఓ సారి రెన్యువల్ చేసుకోవాల్సి ఉండేదని, దీనిని 8 సంవత్సరాలకు ఓసారి రెన్యువల్ చేసుకునేలా మార్పు చేయటం జరిగిందన్నారు. తమ వినతిని ముఖ్యమంత్రి వివరంగా విని వెంటనే ఉన్నతాధికారులు ఆదేశాలు సైతం ఇవ్వటం జరిగిందన్నారు. రెండురోజుల్లోపే ఈ అంశాలకు సంభందించిన జీవోలు జారీ కానున్నాయన్నారు. అడిగిన వెంటనే సమస్యల పరిష్కారానికి సహకరించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మిగిలిన హామీలను సైతం నెరవేర్చేందుకు కృషిచేస్తామన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## సంగం కొండవద్ద క్వారీ వద్దంటూ నిరసన





**సంగం మార్చి 20 ప్రబాతవార్త** సంగంలోని స్థానిక సచివాలయంలో ఆర్‌డిఒ కరుణకుమారి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇంజనీర్ రాజశేఖర్ క్వారీ అనుమతులకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుకు అధికారులు క్వారీ అనుమతులుకు సంబంధించిన విధివిధానాలను ప్రజలకు వివరించారు.ముందుగా ఈ విషయాన్ని టామ్‌టామ్ వేయలేదంటు ఆందోళనకు దిగారు.కొంతమంది క్వారీ కావాలని,మరికొంతమంది క్వారీ వద్దని నినాదాలు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో గందరగోళ పరిస్థితి నెలకొంది.ఎస్ఐ నాగార్జునరెడ్డి అక్కడికి చేరుకొని సర్దుబాటు చేశారు.క్వారీ వల్ల కొంతమంది ప్రాణ నష్టం జరుగుతుందని చెప్పగా మరికొంత మంది ఉపాధీ లబిస్తుందని అన్నారు.అధికారులు ప్రజల వద్ద నుండి అన్ని అభిప్రాయాలు స్వీకరించారు. ఎవ్వరు ఆందోళన చెంద వద్దని ఆర్‌డిఒ కరుణకుమారి వారికి సూచించారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు లక్ష్మీప్రసన్న, వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి,కర్నాటి రవీంద్రరెడ్డి,కాకుమధుసూదన్‌యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీకాంత్‌కు చంద్రబాబు అభినందనలు



**కందుకూరు,మార్చి20,ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అభినందించారు.సోమవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ అధినేతను కలిశారు.తనకు టిక్కెట్టు ఇచ్చి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం ఇటీవల ఎన్నికైన చిరంజీవులు,రామ్‌గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌లను అధ్యక్షులు చంద్రబాబు అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ తన భుజం తట్టి ఎన్నికల్లో నిలబెట్టి గెలిపించినందుకు చంద్రబాబుకు,లోకేష్‌కు తను జన్మాతరం రుణపడి ఉంటానన్నారు.రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చంనాయుడు,పార్టీ నేతలు ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు జిల్లా తెలుగుదేశం నాయకులకు శ్రీకాంత్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## అసెంబ్లీలో దాడిని ఖండించిన సోమిరెడ్డి

**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం** జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని సాధించిందనే అక్కసుతోనే అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేలు డోలా.బాలవీరాంజనేయస్వామి, గోరంట్ల.బుచ్చయ్యచౌదరిపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడికి పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి సోమవారం ఒ ప్రకటనలో ఖండించారు. ప్రధానంగా పులివెందులకు చెందిన రాంగోపాల్‌రెడ్డి, పశ్చిమ రాయలసీమలో విజేతగా నిలవడంతో వారి ఫ్రస్టేషన్ పీక్‌కి చేరిందన్నారు. వారి అక్కసును నేడు నిండు సభలో దాడుల రూపంలో తీర్చుకునేందుకు భౌతిక దాడులకు దిగుతున్నారని ఆయన ఆరోపించారు. అది అసెంబ్లీ లాగా కాకుండా చంద్రబాబునాయుడు చెప్పినట్టు కౌరవసభగా మారిపోయిందని ఆయన విమర్శించారు. దళితుడు, విద్యావంతుడు, సంస్కారవంతుడు, సౌమ్యుడైన డోలా.బాలవీరాంజనేయస్వామితోపాటు సీనియర్ నాయకుడు గోరంట్ల.బుచ్చయ్యచౌదరిలపై దాడి చేయడం వైసీపీ ఎమ్మెల్యేల అరాకాలకు పరాకాష్టకు మరో రూపమన్నారు. ప్రజాస్వామ్యమంటే లెక్కలేని నియంత జగన్‌రెడ్డి మార్గదర్శకంలో నడిచే ఎమ్మెల్యేలకు చట్ట సభలంటే గౌరవం లేకుండా పోతోందని సోమిరెడ్డి మండిపడ్డారు. ఈ పరిణామాలన్నింటికీ వైసీపీ తగు మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## శాసనసభలో టీడీపీ తీరు అప్రజాస్వామికం

**నెల్లూరు,మార్చి20 ప్రభాతవార్త-విద్య** దేవాలయంలా భావించే శాసనసభలో తెలుగదేశం పార్టీ సభ్యులు ప్రవర్తించిన తీరు అప్రజాస్వామికమని ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు, సింహపురి స్పోర్ట్స్ పౌండేషన్ పౌండర్ ముక్కాల ద్వారకానాద్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సభ స్పీకర్‌పై పేపర్లు విసరటం, ప్లకార్డులను మెహంమీద ప్రదర్శించటం, శోచనీయమన్నారు. స్పీకర్ కు మద్దతుగా పోడియం వద్దకు వెల్లిన వైసిపి ఎమ్మెల్యేలు సుధాకర్‌బాబుపై కూడా టిడిపి నాయులు దాడికి పాల్పడనం హేయమని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక తెలుగుదేశం ఇటువంటి యుక్తులు పన్నుతందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశంకు తగిన గునపాఠం చెప్తారన్నారు.

## కుటుంబ నియంత్రణపై శిక్షణ

**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం** స్థానిక దర్గామిట్టలో ఉన్న ప్రభుత్వ పెద్దాసుపత్రి ఆవరణంలో ఉన్న పీపీయూనిట్ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అనంతసాగరం, చాకలికొండ తదితర పిహెచ్‌సీల డాక్టర్లకు, సపోర్టింగ్ స్టాఫ్‌కు కుటుంబ నియంత్రణలో ఆధునిక పద్ధతులపై గత 15రోజులుగా ఇస్తున్న శిక్షణ సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య పాల్గొని మాట్లాడుతూ వైద్య విధానంలో వస్తున్న నూతన చికిత్సా విధానాలు వైద్య సిబ్బంది శిక్షణ ద్వారా తెలుసుకుంటారన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారికి డీఎంహెచ్ఓ పెంచలయ్య శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ అధికారి సహన తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించండి



**నెల్లూరు అర్బన్,మార్చి20,ప్రభాతవార్త** స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ చక్రధర్‌బాబు జెసి రోణంకి కూర్మనాధ్,డిఆర్‌వో వెంకటనారాయణమ్మలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి వినతులు అందజేశారు.స్వయంగా కలెక్టర్‌కు అర్జీలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖ అధికారులకు పిలిపించి వచ్చిన అర్జీలను పరిష్కరించాలని సూచించారు.అంతకు మునుపు జిల్లా కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం,ఉద్యోగుల హాజరు,గృహనిర్మాణం,వంటనష్టం,ధాన్యం సేకరణ,ఫ్లూవైరస్, గడపగడపకు మన ప్రభుత్వం తదితర కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గురువారం అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అంశాల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షిస్తున్నట్లు చెప్పారు.వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వస్తున్నారని ఆ అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కొందరు జిల్లా అధికారులు స్పందన లాగిన్‌లు తెరవడం లేదని వాటిని వెంటనే తెరిచి అర్జీలు పరిష్కరించే చర్యలు తీసుకోవాలన్నారు.అర్జీదారులను పిలిపించి పరిష్కారం చేయలేనివి వారి సమక్షంలో వివరించాలన్నారు.పేదలందరికీ గృహనిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22నుంచి ఏప్రిల్ 15వరకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు.జిల్లాలో ధాన్యం సేకరణకు జిల్లా సంయుక్త కలెక్టర్‌ను సంప్రదించాలని తెలిపారు.అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటల అంచనాలను గ్రామసచివాలయాల పరిధిలో నష్టపరిహారం కోసం నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈవో బి.చిరంజీవి, డిఆర్‌డిఎ, డ్వామా,ఏపిఎమ్ఐపి,గృహనిర్మాణ సంస్థ పిడిలు కెవి.సాంబశివారెడ్డి,వెంకటరావు,ఇతర జిల్లా అధికారులు హాజరైయ్యారు.

## సిబ్బందికి ముఖహాజరు తప్పనిసరి



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి20,ప్రభాతవార్త** నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది తప్పనిసరిగా ముఖహాజరు నమోదు చేసుకోవాలని నగర కమీషనర్ హరిత స్పష్టం చేశారు.ఈ విధానం ద్వారానే జీతాల చెల్లింపులు జరుగుతాయని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికగా కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ఆమె పై అంశాలను ఉద్యోగులతో చర్చించారు.తదుపరి స్పందనకు హాజరైన వారి నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ స్పందన కార్యక్రమంలో 23 అర్జీలు వచ్చాయి.

వాటిని పరిశీలించి సంబంధిత శాఖ అధికారులకు పంపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్ధిష్ట గడువులోపు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలోని ఆస్తి,మంచినీటి కుళాయి, డ్రైన్లు, ఖాళీస్థలం,వాణిజ్య ప్రకటనల పన్నులతోపాటు ప్రతి ఇంటి నుంచి యూజర్ చార్జీల వసూళ్లకై సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని కోరారు.జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష రీసర్వే పనులను వేగవంతం చేయాలని చెప్పారు.సచివాలయాల వారీగా రీసర్వే పనులు పూర్తి చేసిన అనంతరం రికార్డులు భద్రపరచాలని కమీషనర్ హరిత సిబ్బందికి సూచించారు.నగరంలోని అన్ని డివిజన్లలో వీధి కుక్కల నియంత్రణకై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందుకోసం 9553219996 అనే నెంబర్ ఫిర్యాదుల కోసం ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని ఆ ప్రాంత వాసులు ఈ నెంబర్ ద్వారా అధికారులకు తెలియ జేస్తే కుక్కల నియంత్రణ చర్యలు చేపడతామన్నారు.అధికారులు సంపత్‌కుమార్, చంద్రయ్య, సంజయ్, శేషగిరిరావు, మేనేజర్ ఇనియితుల్లా, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది హాజరైయ్యారు.

## ప్రారంభమైన ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనం



**నెల్లూరు,మార్చి20 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కెఏసీ కళాశాలలో సోమవారం సంస్పాతిం మూల్యాంనం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్ పాల్గొని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. మూల్యాంకనాన్ని పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. సిబ్బంది నిబద్ధతతో మూల్యాంనకంలో పాల్గొనాలని కోరారు. సమస్యలు ఏదైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వాటి సాధనకు కృషిచేస్తామని తెలిపారు.

**ఇంటర్ పరీక్షల్లో విద్యార్థి డీబార్:**

సోమవారం జరిగిన ఇంటర్ ప్రథమసంవత్సరం పరీక్షల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లా కోటలోని ఏపీడబ్ల్యూ జూనియర్ కళాశాలలో మాల్ ప్రాక్టీసుకు పాల్పడుతున్న విద్యార్థిని అధికారులు డీబార్ చేశారు.

కాగా సోమవారం జరిగిన పరీక్షల్లో 28548మంది జనరల్ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 27710మంది హాజరైయ్యారు. 838మంది గైర్హాజరైయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1800 హాజరుకావాల్సి ఉండగా 1607మంది హాజరైయ్యారు. 193మంది గైర్హాజరైయ్యారు. పరీక్షాకేంద్రాలను పరీక్షల కన్వీనర్, ఆర్ఐఓ టి.వరప్రసాద్, జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి మధుబాబు, తదితరులు తనిఖీచేశారు.

## పోలీస్ స్పందనకు వెల్లువెత్తిన ఫిర్యాదులు




**నెల్లూరు క్రైమ్,మార్చి20,ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్ర మానికి సోమవారం రోజు జిల్లా నలుమూలలనుంచి తమ సమస్యలతో అర్జీదారులు బారులు తీరారు.సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులకు భోజన సదుపాయం పోలీస్ అధికారులు కల్పిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విజయరావు మాట్లాడుతూ ముఖ్యంగాఉద్యోగాలు ఇసా్తమని చెప్పే దళారులు మాటలు విని మోసపోవద్దని,సివిల్ కేసుల పరిష్కారానికి తగు సలహాలను న్యాయ నిపుణుల నుంచి అందుకొని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీచేశారు.ముఖ్యంగా మహిళలపై దాడులు,అసభ్యకర సందేశాలు,భద్రతకు సంబంధించిన,భార్యాభర్తల మధ్యసమస్యలు మరియు తల్లిదండ్రులను నిర్లక్ష్యంగా చూసే కన్న బిడ్డలపై వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించా లని కోరారు.ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తోపాటు అడిషనల్ ఎస్పీ హిమవతి,పోలీస్ అధికారులు తదితరు లు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి స్మాష్ రాకెట్ పోటీల్లో సత్తా చాటిన ఆంధ్రా కీడాకారులు



**నెల్లూరు,మార్చి20 ప్రభాతవార్త-విద్య** రాజస్థాన్‌లోని జైపూర్ చౌహాన్ స్టేడియంలో మూడురోజులపాటూ నిర్వహించిన రెండవ జాతీయస్థాయి స్మాష్ రాకెట్ సీనియర్ పురుష,మహిళల డబుల్స్ పోటీల్లో ఆంధ్రా జట్టు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ఈ పోటీల్లో తొలిసారి పాల్గొన్న ఆంధ్రా మహిళా జట్టు అత్యుత్తమంగా ప్రతిభను కనపరిచి జాతీయస్థాయిలో తృతీయస్థానాన్ని కైవశం చేసుకుంది.

ఈ విభాగంలో ఎం.దేవిక, పి.విజయ,పి.సుజాతలు ప్రతిభ కనపరిచి నందుకు గాను కాంస్యపతకాలను, జ్ఞాపికను, ప్రశంశా పత్రాలను అందిచి సత్కరించారు. అలాగే తొలిసారి ఈ పోటీల్లో పాల్గొన్న పురుషుల జట్టుకుడా అత్భుతమైన ప్రతిభ కనపరచటంతో జాతీయస్థాయిలో నాల్గవ స్థానాన్ని దక్కించుకున్నారు. పురుషుల విభాగంలో జి.మహేష్, పి.కాంత్రికుమార్, ఎక్‌కే.కరిముల్లా, పి.సాయిబాబులు ప్రతిభ కనపరిచి ప్రతిభా అవార్డులను, జ్ఞాపికలను అందుకున్నారు. గెలుపొందిన క్రీడాజట్లకు జయపూర్ మేయర్, కమీషనర్‌లు అభినందించి పతకాలను అందజేశారు.కాగా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రఖ్యాతినిక ఇనుమడింపచేసిన క్రీడాకారులను స్మాష్ రాకెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.దేవిక, సిరాజ్‌లు అభినందించారు. 14 రాష్ట్రాలనుండి క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో రాష్ట్రంనుండి తొలిసారి పాల్గొని పతకాలు సాధించటం గర్వకారణమని తెలిపారు. రానున్న రోజుల్లో వారు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.

## ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ని తనిఖీ చేసిన ఇన్‌చార్జ్ ఎంపిడిఓ



**బిట్రగుంట, మార్చి 20 ప్రభాతవార్త** బోగోలు మండలంలో సోమవారం ఆధార్ స్పెషల్ డ్రైవ్ చేపడుతున్న ముంగమూరు, నాగులవరం సచివాలయాలలో సోమవారం ఇన్‌చార్జ్ ఎంపిడిఓ శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ నెల 20 నుండి 29వ తేది వరకు జరుగుతున్న ఈ ఆధార్ స్పెషల్ క్యాంప్‌లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆధార్ అప్‌డేట్ చేసుకోకపోతే ఈ ఏడాది తర్వాత వారి ఆధార్ నెంబరు రద్దు చేయడం జరుగుతుందని దీనివల్ల ప్రభుత్వ పథకానికి లింక్ అయిన ఆధార్ నెంబరు నిలిచిపోవడం వల్ల లబ్ధిదారులు నష్టపోతారని ఆమె చెప్పారు. ఈ స్పెషల్ డ్రైవ్‌ను పర్యవేక్షించేందుకు ఆయా సచివాలయాలలో ప్రత్యేకాధికారులను కూడా నియమించినట్లు ఆమె తెలిపారు.

## సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి




**కోవూరు మార్చి 20ప్రభాతవార్త** ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను పూర్తిగా అవగాహన చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కే సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరపు గ్రామంలోనిగీతాంజలి కళాశాలలో సోమవారం ఇంటెలిజెంట్ ఆటో మిషన్ త్రూ మిషన్‌లెర్నింగ్‌పై నాలుగో సంవత్సరం సిఎస్‌సి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మిషన్ లెర్నింగ్ ,డీప్‌లెర్నింగ్‌తోమంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు కావలసిన అనేక అంశాలపై ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసదస్సుకు రిసోర్స్ పర్సన్ జబీర్ అహ్మద్,వెంకటసాయిలు వ్యవహారించారు. సమన్వయకర్తలుగా డాక్టర్ బాబు,డాక్టర్ సాయిసింధులు వ్యవహారించారు.

## రైతుల శ్రమదానంతో పొలాల్లో తొలగించిన వర్షపు నీరు



**బిట్రగుంట, మార్చి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం తెల్లగుంట, ఉమామహేశ్వరపురం, అల్లిమడుగు గ్రామాల్లో అకాల వర్షాల వల్ల నీట మునిగిన వరి పంటను దక్కించుకునేందుకు రైతులు శ్రమదానంతో సోమవారం జెసిబి ద్వారా కాలువలు ఏర్పాటు చేసి వర్షపు నీరు బయటకు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ గ్రామాలలో 60 శాతం పైగా అకాల వర్షానికి పంట నీట మునిగినది తెలిసిందే.

## డెక్సా స్కానింగ్ మిషన్ ప్రారంభించిన అపోలో

**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం** ఎముకలు పటుత్వాన్ని గుర్తించే అతి అధునాతనమైన డెక్సా అనే స్కానింగ్ యంత్రాన్ని అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, సిఈఓ నవీన్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెక్సా స్కానింగ్ ద్వారా ఎముకల్లో కాల్షియం, పాస్ఫేట్, మినరల్స్, మనిషి శరీరంలో ఉన్న కొవ్వు శాతం ఎంత మోతాదులో ఉన్నాయో లేదో దీని ద్వారా గుర్తించవచ్చని వారు పేర్కొన్నారు. ఈ స్కానింగు ప్రధానంగా ఎముకల బలహీనతను తద్వారా వచ్చే సమస్యలను వెంటనే గుర్తిస్తుందని వారు వెల్లడించారు. ఈ పరీక్షను ఆడవాళ్ళకి మెనోపాజ్ సమయంలో, ఎక్కువ మోతాదులో మద్యం సేవించే వారికి, వీఐటిఓ-డి లోపం ఉన్నవాళ్ళకి, స్టెరాయిడ్స్ ఎక్కువ రోజులు తీసుకున్న వాళ్ళకి, ఆర్థెటీస్ సమస్య ఉన్న వాళ్ళకి చేస్తారన్నారు. ఈ సదావకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఆ ఆసుపత్రి శస్త్రచికిత్స హెడ్ బాలరాజు, హెచ్ఓడి డాక్టర్ గాయత్రి, డాక్టర్ రమేష్, డాక్టర్ షబానా, డాక్టర్ అర్షియా, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యేలపై దాడి అమానుషం

**బుచ్చి మార్చి 20 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలు దేవాలయంగా భావించే అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యేలు డోలా బాలవీరాంజనేయస్వామి,గోర ంట్ల బుచ్చయ్య చౌదరిపై వైసిపి ఎమ్మెల్యేలు దాడి చేయడం అమానుషమని జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,జిల్లా నాయకులు కరకట్ల మల్లికార్జున తీవ్రంగా ఖండించారు.బుచ్చిరెడ్డిపాళెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వారు అధికారపార్టీ పట్ల నిరసన తెలియజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఘన విజయం రావడంతో వైసిపి జీర్ణించుకోలేకపోతుందని అన్నారు. వైసిపి ఎమ్మెల్యే వారి అక్కసు అంతా నిండు సభలో దాడుల రూపంలో భయటపెట్టారని అన్నారు. అసెంబ్లీలో జరిగిన దానిని రాష్ట్ర ప్రజలందరు చూస్తున్నారని వారు పేర్కొన్నారు.దళిత ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామిపై చేసిన దాడి అమానుషామని ఖండించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దళితులను టార్గెట్ చేసిందని వారు విమర్శించారు.వైసిపి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే గుణపాఠం చెబుతారని అన్నారు. వైసిపి హయాంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రావెళ్ల వీరేంద్రచౌదరి, అమరేంద్రరెడ్డి, కరకట మల్లికార్జునరెడ్డి, చెముకుల వెంకయ్య, గరికపాటి రాజేంద్ర, వినీల్‌రెడ్డి, జిల్లా బిసి నాయకులు కావలి వెంకటేశ్వర్లు,బత్తల హరికృష్ణ,బండ్ల కొండయ్య,మహేష్‌నాయుడు,తాళ్ల నరసింహస్వామి, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,వల్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వరిపంట రైతులు జాగ్రత్త వహించాలి



**సైదాపురం మార్చి 20 ప్రభాతవార్త** మండలంలోని వరిపంట రైతులు పంట చెడిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలోని వరిపంట పొలాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు గత నాలుగురోజులుగా కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న వరిపంటను అంచనా వేయుటకు పొలాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని 19 రైతు భరోసా కేంద్రం పరిధిలో వ్యవసాయ సహాయకులు రైతుల వెంట వెళ్లి పొలాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.రైతులు తప్పనిసరిగా వరి పొలాలలో నిలువ వున్న నీరు బయటకు పంపే మార్గ చేయాలని అదేవిధంగా ఒక్క లీటర్ నీటికి 50 గ్రాములు ఉప్పు కలుపుకొని పిచికారి చేస్తే ధాన్యం మొలకెత్తకుండా నివారించుకోవచ్చునని అన్నారు. పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## అకాలవర్ష బాధితరైతులను ఆదుకోండి



**జలదంకి, మార్చి20, ప్రభాతవార్త:** నిన్న,మొన్న కరిసిన అకాల వర్షాలకు మండలంలో పంటనష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అఖిలపక్షం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.నాయకులు టి.మాల్యాద్రి,బలిజేపల్లి వెంకటేశ్వర్లు,వేలమూరి శివశేఖరరెడ్డి,దమ్ము దర్గాబాబు,రావి మాధవరావు తదితర నేతలు రైతులతో కలసి సోమవారం తహసిల్‌దార్ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ విధ్యాధరి,తహసిల్‌దార్ పద్మావతిలను కలిశారు.పలుగ్రామాలలో నోటికాడకొచ్చిన వరిపైరుగాలి,వానకు దెబ్బతిని నేలరాలిన వైనాన్ని వివరించారు.ఆరుగాలం కష్టించి పండించిన దాన్యపురాసులు తడిసిముద్ధై కర్షకులు కుదేలైన విధానాన్నిగూర్చి సవివరంగవారి దృష్టికి తీసుకువచ్చారు.తక్షణం కర్షకులను ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.ఆర్.బి.కెలద్వార ప్రభుత్వం నేటివరకు ధాన్యాన్ని కొనుగోలుచేయలేదని ఇది ఎంతమాత్రం రైతులను ఆదుకునే చర్యలుకావని తెలియజేశారు.వెంటనే కొనుగోలుచేసి వారిని ఆదుకోవాలని కోరారు.రైతులవద్ద వున్నధాన్యంతోపాటు తడిసిన దాన్యాన్ని ప్రభుత్వం పుట్టి 17,500లకు కొనుగోలుచేయాలని అన్నారు.అంతే కాకుండా తూకాలలో మోసాలను అరికట్టి,మద్ధతుధరకంటే తక్కువకు కొనుగోలు చేసిన వారిపై చర్యలుతీసుకోవాలని డిమాండ్‌చేశారు.వినతిపత్రం అందజేశారు.

## బి.ఎల్.ఒలతో సమావేశం



**జలదంకి, మార్చి20, ప్రభాతవార్త:** మండలంలోని బూతుస్థాయి అధికారులతో తహసిల్‌దార్ పద్మావతి సమావేశమయ్యారు.సోమవారం స్తానిక కార్యాలయంలో ఆదార్ సీడింగ్,ఫోన్ నంబర్‌లను లింక్‌చేయాలని సూసించారు.క్లైమ్స్ వుంటే ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్‌చేసి పరిష్కరించాలని చెప్పారు.స్తానిక సర్పంచ్‌లతో సమన్వయంచేసుకొని ఓటర్ జాబితాను అప్‌డేట్ చేయాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో వుండాలని కోరారు.ఈసమావేశంలో ట్రైనీ కలెక్టర్ విధ్యాధరి,డి.టి భరత్ తదితరులు పోల్గొన్నారు.

## వైరస్‌పై ప్రజలు జాగ్రత్త పాటించాలి



సైదాపురం మార్చి 20 ప్రభాతవార్త కొత్త వైరస్‌పై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎంపిపి పలుగోటి పెంచలమ్మ సూచించారు. మండల పరిధిలోని కలిచేడు గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ ఎస్ సురేష్ బాబుఆద్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతుహెచ్ఐ3 ఎన్ 2 అనే వైరస్ వ్యాప్తి చెందకుండా నిరుధించుటకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలనిచెప్పారు. ఎవ్వరికైనా మూడు రోజులగా దగ్గు జలుబు,జ్వరం ఉంటే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జిలానీ బేగ్,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.

## విఎస్‌యు కళాశాలలో అంతర్జాతీయ పిచ్చుకుల దినోత్సవం




**కావలి రూరల్, మార్చి 20 ప్రభాతవార్త** కావలిలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కళాశాలలో జంతుశాస్త్ర విభాగం నందు సోమవారం అంతర్జాతీయ పిచ్చుకుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ యం.సుశీల, సహాయ ఆచార్యులు, జంతుశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ వి.శైలజ, సహాయ ఆచార్యుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.శైలజ మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక దేశాలలో ప్రతి సంవత్సరం మార్చి 20వ తేదిన ప్రపంచ పిచ్చుకుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఐలవ్ స్పారోస్ అనే థీమ్ ప్రకారం వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ థీమ్‌లో ఎక్కువ మంది ప్రజలు పిచ్చుకలను రక్షించడానికి అనేక అవగాహన కార్యక్రమాలు, ప్రచారాలు జరుపుతున్నారని తెలిపారు.అనంతరం పిచ్చుకుల దినోత్సవ ప్రాముఖ్యతపై డాక్టర్ యం.సుశీల మాట్లాడుతూ మనందరికి చిన్నప్పటి నుంచి పిచ్చుకలతో ఏదో ఒక ప్రత్యేక బంధం వుందని తెలిపారు. పిచ్కుకలు స్నేహపూర్వకత, సమూహాలల్లో నివసించే ప్రకృతికి ప్రసిద్ది చెందాయని అవి అంతరించిపోయే దశలో వున్న ఈ సమాజిక కిలకిలా రావాల పక్షులను రక్షించుకునేందుకు దేశాలల్లో అవగాహన పెంచేందుకు ప్రపంచ వ్యాప్తంగా పిచ్చుకుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన పర్యావరణ వ్యవస్థకు పిచ్చుకల విలువపై ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు. జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి.సుధాకర్‌రెడ్డి పిచ్చుకలు అంతరించపోవడానికి గల కారణాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ విభాగపు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలు ఉపయోగించుకోవాలి



**కావలి రూరల్, మార్చి 20 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామ పంచాయతీలో సోమవారం జరిగిన ఆధార్ క్యాంప్‌ను కావలి ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ కావలి రూరల్ మండల పరిధిలో ఈ నెల 20,21,27,28,29 తేదీలలో మొబైల్ ఆధార్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా 5 సంవత్సరాల లోపు పిల్లలకు కొత్త ఆధార్‌కార్డులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 10 సంవత్సరాల క్రితం తీసుకున్న ఆధార్‌కార్డులను అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఈ ఆధార్ క్యాంప్‌పై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకునే విధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రుద్రకోట పంచాయతీ కార్యదర్శి మస్తాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై బిజెపితో తాడోపేడో తేల్చుకుంటాం




**కొండాపురం, మార్చి 20 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణకై బిజెపితో తేడాపేడో తేల్చుకుంటామని ఎంఎస్‌పి నెల్లూరు జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ హెచ్చరికలు చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్య సాధనలో భాగంగా మహాజన నేత మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదిన మర్రిపాడులో ప్రారంభమైన పాదయాత్ర 6 రోజు సోమవారం కొండాపురం మండలం యర్రబల్లి గ్రామంలో సాగింది. అక్కడి నుండి కొనసాగిన మాదిగల సంగ్రామ పాదయాత్ర మధ్యాహ్ననికి గొట్టిగుండాల గ్రామానికి చేరుకుంది. గ్రామంలో మాదిగలు అడుగడు గునా నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమానికి మాదిగ పెద్దలు, మహిళలు, విద్యార్థులు, యువకులు పెద్దఎత్తున తరలివచ్చారు.అనంతరం పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషమంలో బిజెపి ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. ఈ విషయాన్ని ప్రతి మాదిగ పల్లెల్లో తెలియజేసి చైతన్యపరుస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణపై స్పందించకుంటే బిజెపితో తాడేపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఏప్రిల్ 3వ తేదిన జరిగే బిజెపి కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జ యప్రదం చేయాలని కోరారు. ఎంఎస్‌పి రాష్ట్ర సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 27,28 తేదిలలో చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో జంతర్‌మందర్ వద్ద జరిగే మహాధర్నాకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు ఆంథోని మాదిగ, కందికట్టు కిశోర్ మాదిగ, పదర్ల హజరత్ మాదిగ, పదర్ల మాల్యాద్రి, తప్పెట కొండలరావు, పదర్ల మల్లిఖార్జున,పదర్ల రంతుల్లా, గంగపట్ల ఆయిలు, పదర్ల చి న్నా, పందిటి రాజీవ్‌గాంధీ, పదర్ల కొండలరావు, జి.అభిషేక్,బండారు కుట్టి, బి.వెంకటేష్, గంటా ప్రవీణ్, మాదిగ విద్యార్థులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## మహిళ జీవనోపాధికి ప్రభుతం చేయూత



**సీతారామపురం మార్చి 20 ప్రభాతవార్త** సీతారమపురం మండలంలోని వెలుగు కార్యాలయంలో పిఎంఇజిపి అండ్ పిఎంఎప్ఎంఇ సంబంధించి మిషన్స్ లబ్ధిదారులకు ఎన్నిక చేసుకోవడం కోసం అవగాహన కార్యక్రమాన్ని ఏపిఎం డిడబ్ల్యూ సుధాకర్‌రావు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ఏరియా కోర్డినేటర్ శేషారెడ్డి హాజరైయ్యారు.అనంతరం శేషారెడ్డి మాట్లాడుతు పొదుపు సంఘ మహిళలందరు గ్రామ సంఘ మహిళలందరు స్థిరమైనటువంటి జీవ నోపాధిని ఏర్పాటు చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో లక్షకు 35 వేలు సబ్సిడి రుణాలను పొదుపు మహిళలకు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉన్నదని తెలిపారు. ప్రతి మహిళ ఒక జీవనోపాధిని ఎంచుకొని దాని ద్వారా నెలకు పదివేల రూపాయాలు ఆదాయం వచ్చే విధంగా తన కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈపథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పొదుపు సంఘం మహిళలు,ఇఓఎలు, సిసిలు, ఎప్‌పిఓసిసి అకౌంటెంట్ ఎంఎస్‌ఒబి హాజరైయ్యారు.

## రంజాన్ ఉపవాసదీక్ష క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రాజేష్



**కందుకూరు, మార్చి20, ప్రభాతవార్త** రంజాన్ ఉపవాసదీక్ష క్యాలెండర్‌ను జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆవిష్కరించారు.సోమవారంతన కార్యాలయంలో జరిగిన మైనారిటీ నేతల సమక్షంలో ఉపవాసదీక్ష క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ నెల23నుంచి ఎంతో పవిత్రమైన రంజాన్‌నెల ప్రారంభమవుతుందని రాజేష్ తెలిపారు.నెల రోజులపాటు ముస్లింసోదరులు అత్యంత నిష్ఠతో,భక్తితో దీక్ష చేపడతారని వెల్లడించారు.ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతోపాటు ఇతర మతాలవారు కూడా భాగ స్వాములవుతారని రాజేష్ పేర్కొన్నారు.ఆయన ముస్లింలదంరికీ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నేతలు ఖాధర్‌భాషా, సయ్యద్ జియా,షేక్.యస్దానీ,షేక్.ఖాదర్ భాషా,షేక్.నిషాక్,గౌస్‌భా షా,కరిముల్లా తదితరులు హాజరైయ్యారు.

## టిడిపి ఎమ్మెల్యేలపైదాడి అమానుషం



**ఉదయగిరి మార్చి 20 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని చెంచలబాబు అతిథి గృహంలో టిడిపి మండల కన్వీనర్‌చింతనబోయిన బయ్యన్న విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతురాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన సాగిస్తుందని అందుకు ప్రజల నుండి వచ్చిన వ్యతిరేఖతే 3 టిడిపి ఎంఎల్‌సి స్థానాలు కైవశం అయ్యాయని తెలిపారు. ఆవిజయాన్ని జీర్ణించుకోలేని వైసిపి ప్రభుత్వం విపక్ష తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై అసెంబ్లీలో అధికార వైసిపి ఎమ్మెల్యేలు గుండాలు మాదిరిగా దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే కళంకమని అన్నారు. టిడిపి ఎమ్మెల్యేపై వైసిపి రౌడిల దాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో బ్లాక్ డే అని ఆయన తెలిపారు.మూడు ప్రాంతాలలో పట్టభద్రులు వైసిపి చీకొడుతు టిడిపి అభ్యర్థులను గెలిపించినా వైసిపి ప్రభుత్వానికి బుద్ధిరాలేదని తెలిపారు.అసెంబ్లీలో మంత్రి అంబటి రాంబాబు వీధి రౌడికంటే గోరమైన ప్రవర్తన రాజకీయాలకే కళకం తెచ్చేదిగా ఉందని అన్నారు. టిడిపి సభ్యులు అసెంబ్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే టిడిపి వారు ఒక్కరుంటే మనం ముగ్గురం ఉన్నాం కొట్టండి అంటు మంత్రి రాంబాబు కేకలు వేయడం ఒక్కసారిగా వైసిపి ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా టిడిపి ఎమ్మెల్యేపై దాడికి దిగడం ప్రజాస్వామ్యంపై భారత రాజ్యాంగంపై దాడి అని తెలిపారు.వైసిపి ప్రభుత్వం తమ తప్పును సరిదిద్దుకోకపోతే మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు సూచనలతో ధర్నాలు ఆందోళనలు చేపడుతామని ఈ సందర్భంగా తెలిపారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు,టిడిపి లీగల్ అడ్వైజర్ లాయర్‌రామారావు,ఎస్‌సిసెల్ అద్యక్షులు కాకి ప్రసాద్,టిఎన్ఎస్ఎప్‌నాయకులు శివా, గండిపాళెం రెడ్డిబత్తిన అంకయ్య,యువనేత సాయి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యేలపై దాడి సిగ్గుచేటు

కందుకూరు,మార్చి20,ప్రభాతవార్త శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై వైసిపి ఎమ్మెల్యేలు దాడులు చేయడం సిగ్గుచేటని టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు.శాసనసభలోనే ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు.దళిత నేత,సీనియర్ శాసనసభ్యులు డాక్టర్ బాల వీరాంజనేయస్వామి,గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై అధికారపార్టీ వైసిపి ఎమ్మెల్యేలు స్పీకర్ సమక్షంలో దాడిచేయడం అవివేకమని టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ అన్నారు.కాగా టిడిపి ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని నిరసిస్తూ కందుకూరు నేతలు నిరసనకు దిగారు.ఈ సందర్భంలో పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రజాస్వామ్యయంలో ప్రజాసమస యలను మాట్లాడేందుకు శాసనసభ వేదికని అయితే అధికారపార్టీ నేతలు దాడులు చేయడం దుర్మార్గమని ఆ పార్టీ నేతలు జి.మోషే, చిలకపాటి మధు,చదలవాడ కొండయ్య తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు.

## టిడిపి ఎమ్మెల్యేల ప్రవర్తన సరిగాలేదు

**కందుకూరు, మార్చి20, ప్రభాతవార్త** శాసనసభలో టిడిపి ఎమ్మెల్యేలు వైసిపి దళిత ఎమ్మెల్యేలపై దాడులు చేయడం ఖండిస్తున్నామని వైసిపి నేతలుఒక ప్రకటనలో తెలిపారు.శాసనసభలో ప్రజా సమస్యలపై చర్చించాల్సి న నేతలు స్పీకర్,తోటి ఎమ్మెల్యేలపై దాడులు చేయడం ఏమిటని ఎస్‌కె రఫీ,అబ్దుల్ రహ్మాన్,జాజుల కోటేశ్వరరావు,ముప్పవరపు కిషోర్ తదితరులు ప్రశ్నిం చారు.వైసిపి ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు.

## అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి



**బిట్రగుంట, మార్చి 20 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని మండలాల్లో ఉరుములు, మెరుపులతో కురిసిన అకాల వర్షాలకువరిపైరు దెబ్బతిన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్‌రావు డిమాండ్ చేశారు. బోగోలు మండలంలోని ఎస్వీపాళెం, జువ్వలదిన్నె పంచాయతీల్లోని గ్రామాల్లో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న వరిపైర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన పంట నష్టంపై రైతులను అడిగి ఆయన తెలుసుకున్నారు. గత రెండు రోజుల క్రిందట కురిసిన అకాల వర్షాల వల్ల మండలంలోని అల్లిమడుగు, ఉమామహేశ్వరపురం, కోవూరుపల్లి, ఎస్వీపాళెం, జువ్వలదిన్నె తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరిపైరు నేలకు ఒరిగిపోవడం, కొన్ని గ్రామాల్లో పంట పూర్తిగా తడిచిపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం ముందుచూపు కొరవడి పంటలు కోసినప్పుడే వారికి సౌకర్యాలు కల్పించి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసివుంటే ఇంత నష్టం సంభవించేది కాదన్నారు. ప్రభుత్వం మొక్కుబడిగా ఆర్‌బికె సెంటర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఏ ఒక్కరి దగ్గర ధాన్యం కొనుగోలు చేయలేదన్నారు. ఇంతవరకు సియంఆర్ రైస్ కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తడిచిన ధాన్యాన్ని రంగు మారకముందే కొనుగోలు చేయాలన్నారు. అలాగే రైతులు కోసిన పంట ధాన్యాన్ని సంరక్షించు కునేందుకు సబ్సిడీపై పట్టలు ఇవ్వడం లేదని ధాన్యాన్ని నింపేందుకు గోనెసంచుల కొరత వుందన్నారు. గతేడాది రైతులు వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి నగదు చెల్లించలేదని రైతులు తెలిపారన్నారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల బిజెపి అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వర్లు, నేతలు గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరా ద్వారా రీ భూసర్వే



**సైదాపురం మార్చి 20 ప్రభాతవార్త** సైదాపురం పంచాయితీ పరిధిలోని మొలకల పూండ్లలలో సోమవారం డ్రోన్ కెమెరా ద్వారా రెవిన్యూ సిబ్బంది భూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దా విజయలక్ష్మీ మాట్లాడుతు వైఎస్ఆర్ జగనన్న శాశ్విత భూహక్కు, భూ రక్ష పథకం ద్వారా డ్రోన్ కెమెరాతో భూ సర్వే చేయడం జరుగుతుందని దీనితో మరలా రీ సర్వే నిర్వహించి హక్కు దారులకు శాశ్విత భూహక్కు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జడ్‌పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య, విఆర్ఓ హజరత్తయ్య, గ్రామ సర్వేయర్ అరుణ్, రెవిన్యూ సిబ్బందితదితరులున్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎ.డి.ఎ



**జలదంకి, మార్చి20, ప్రభాతవార్త:** అకాల వర్షాలకు జలదంకి మండలంలో దెబ్బతిన్న పంటలను వింజమూరు ఎ.డి.ఎ రామిరెడ్డి మండల వ్యవసాయాదికారి శైలజతో కలసి సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగ గాలులు, వర్షానికి నేలరాలిన గింజలు, పైరును చూశారు ఆయాగ్రామాలు గట్టుపల్లి, గోపన్నపాళెం కర్షకుల అధికారులతో బావురుమన్నారు. ఆరుగాలం కష్టించి అందినకాడకు వడ్డీలకు తీసుకువచ్చి పెట్టినపెట్టుబడి ఇలా నీటిపాలవడంపై బాదిత రైతులు అధికారి ముందు గోడువెళ్ళబుచ్చుకున్నారు. నూరుశాతం రైతన్నలు నష్టపోయారని ఈ వైనాన్ని ఉన్నతాదికారుల దృష్టికి తీసుకుపోయి నష్టపరిహారం వచ్చేలా చూస్తామని ఈసందర్భంగ ఎ.డి.ఎ వారికి హామీఇచ్చారు. మొత్తం పదకొండొందల ఎకరాలలో పంటనష్టం జరిగిందని ప్రతిగ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు తిరిగి పరిశీలించి సమగ్రనివేదిక అందజేయాలని ఆయన ఆదేశించారు.

## సహచట్టాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యం

**నెల్లూరు కార్పొరేషన్, మార్చి20, ప్రభాతవార్త** పట్టణాల నుండి గ్రామస్థాయి వరకు సమాచార చట్టాన్ని




తీసుకెళ్లడమే తన లక్ష్యమని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్(సిసిఆర్) జాయింట్ సెక్రటరీ గుత్తి త్యాగరాజు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రెస్ క్లబ్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగావివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టంబోర్డుల్లో సరైన సమాచారం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రిం కోర్టు ఉత్తర్వుల ప్రకారం సిసికెమెరాలు ఏర్పాటు చేయాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి జిల్లాలో కూడా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందించామన్నారు. కొన్ని పంచాయతీల్లో సమాచార హక్కు చట్టం 2005సెక్షన్ ప్రకారం రికార్డులు పరిశీలన జరిపామన్నారు. అందులో గమనించిన కీలక అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తదుపరి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ చట్టంపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగినవారు ఆన్‌లైన్ విధానం ద్వారా సిసిఆర్ సభ్యులుగా చేరవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదిదాసరి సాయి శ్రీనివాసులు, సిసిఆర్ సభ్యులు మనోహర్, వేణు లతోపాటు ఆశపు సురేష్, తాళ్ల నరసింహస్వామి, ఎర్రా ధనుంజయ, పదాల వెంకటేశ్వర్లు, మల్లిబాబు పాల్గొన్నారు.

## 5వ డివిజన్‌లో జనంకోసం జనసేన కార్యక్రమం

**నెల్లూరు, మార్చి20 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక 5వ డివిజన్ సత్యనారాయణపురం, వైకుంఠపురం తదితర ప్రాంతాల్లో జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌లు జనంకోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ ప్రాంతంలో పాదయాత్ర చేస్తూ పార్టీ లక్ష్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగ మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు రానున్న రోజుల్లో తమపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ప్రజలు ఓట్లు వేసి ఆదరించాలని కోరారు. వైకాపా కు బుద్దిచెప్పే సత్తా తమ అధినేతకే ఉందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్ని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటుతో వైకాపాకు బుద్దిచెప్పాలని కోరారు. అనంతరం పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్ యక్రమంలో నాయకులు రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల ఘర్షణపై పలు పార్టీనేతలు ఆందోళన

**ఉలవపాడు, మార్చి20, ప్రభాతవార్త** శాసనసభలో టిడిపి ఎమ్మెల్యేలపై దాడి చేయడం ఖండిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ కల్చర్ ప్రధాన కార్యదర్శిచింతల సింగయ్య పేర్కొన్నారు. మంచి వ్యక్తులుగా పేరుండి వివాదరహితులుగా ఉన్న ఎమ్మెల్యేలు బాలవీరాంజనేయ స్వామి, గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై వైసిపి ఎమ్మెల్యే సుధాకర్‌బాబు మరికొందరు దాడి చేయడం దుర్మార్గమన్నారు. జీవో నెంబర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబుపై టిడిపిసభ్యులు దాడిచేశారని మండల జేసిఎస్ కన్వీనర్ వెలిచర్ల ధనకోటి ఆరోపించారు. తెలుగుదేశం సభ్యులకు కఠినంగా శిక్షించాలని కోరారు.

## ఫీల్డ్ సీజన్ ప్రోగ్రాంపై వివరాలు కోరిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు సిటీ, మార్చి20, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫీల్డ్ సీజన్ ప్రోగ్రామ్ కింద 2021-2022లో చెపట్టిన ఐదు లిథియం ప్రాజెక్టుల వివరాలు తెలపాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో కనుగొనబడిన లిథియం వనరుల వివరాలు, రాష్ట్రానికి ప్రభుత్వం చెల్లించే రాయల్టీ వివరాలను తెలిపమని కోరారు. స్పం దించిన కేంద్రమంత్రి ప్రల్హద్ జోషీ ఫీల్డ్ సీజన్ 20 21-22లో ఒక నిఘా సర్వే(జి4)అన్వేషణ ప్రాజెక్టును ఆం ధ్రప్రదేశ్‌లోని పార్నపల్లె-లోపట్టాను తులప్రాంతాల్లో, అనంతపురం, కడప జిల్లాలో లిథియం(ఎల్ఐ)సంభావ్యతను అంచనా వేసేందుకు చర్యలు చేపట్టిందనిలిఖితపూర్వకంగా సమాచారం ఇచ్చారు. ఆయా ప్రాంతాల్లో లిథియం సంభావ్యతను అంచనా వేయడానికి నిఘాసర్వే కాంపోజిట్ లైసెన్ (సిఎల్)తో వేలం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించామన్నారు. లిథియం ఖనిజాన్ని వెలికితీసినందుకు రాష్ట్రప్రభుత్వానికి రాయల్టీని లీజుదారు చెల్లించాలన్నారు. రాయల్టీ రేటు ప్రస్తుతం యాడ్ వాలోరమ్ ప్రతిపధికన సగటు విక్రయధరలో 12శాతం అని తెలిపారు.

## రంజాన్ పండుగకు ప్రత్యేక సౌకర్యాలపై మేయర్ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి20, ప్రభాతవార్త** ముస్లింలందరూ అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఈ నెల 24వ తేదీన మొదలు కానుం డ డంతో నగరవ్యాప్తంగా ఉన్న అన్ని మసీదుల వద్ద ఏర్పాటు చేయాల్సి న ప్రత్యేక సౌకర్యాలపై సోమవారం సాయంత్రం మేయర్ ఛాంబర్‌లో కమీషనర్ హరితతోపాటు వివిధ విభాగాల అధికారులతో మేయర్ స్రవంతి జయవర్ధన్‌సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముస్లింలు పరమపవిత్రంగా భావించేరంజాన్ మాసం పురస్కరించుకుని అన్ని డివిజన్లలో ఉన్న మసీదుల వద్ద ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రంజాన్ మాసం సందర్భంగాఏర్పాటు చేసే ప్రత్యేక సౌకర్యాలపై దృష్టి సారించాలని తెలిపినట్లు మేయర్ పేర్కొన్నారు. ముస్లింలు ఎక్కువగా నివసించే డివిజన్లలో నెల రోజుల పాటు త్రాగునీరు, వాడకపు నీరునుతెల్లవారు జాము న, సాయంత్రం అంతరాయం లేకుండా సర ఫరా చేయాలని, మసీదుల సమీపంలో నీటి డ్రమ్ములు, అవసరమైన చోట వాటర్ ట్యాంకర్ల ద్వారానీటిని సరఫరా చేయాలని, విద్యుత్ దీపాలుఏర్పాటు చేయాలని, అవసరమైన మసీదుల వద్ద మొబైల్ టాయిలెట్స్, డస్ట్‌బిన్స్ ఏర్పాటుచేసి నిరంతరం పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని అధికారులకు సూచించారు. నగరంలోని అన్ని మసీదుల వద్ద ప్రత్యేక పారిశుధ్య నిర్వహణలో భాగంగా సున్నం, బ్లీచింగ్ చల్లడం, డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రంచేయడం, అన్నిమసీదుల దగ్గర కుక్కలు, పందులు, పశులు సంచారాన్ని నియంత్రించాలని మేయర్అధికారులకు తెలియజేశారు. ఈ సమీక్షాసమావేశంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజారోగ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా టిడిపి ఎమ్మెల్యేలపై వైసిపి రౌడీల దాడి దుర్మార్గం



**కావలి, మార్చి 20 ప్రభాతవార్త** అసెంబ్లీ సాక్షిగా టిడిపి ఎమ్మెల్యేలపై వైసిపి ఎమ్మెల్యేల రౌడీలు దాడి చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ నాయ కులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో ప్రజా సమ స్యలపై చర్చిస్తే దాడులు చేస్తారా అం టూ టిడిపి నాయకులు దుయ్యబట్టారు. అసెంబ్లీలో టిడిపి ఎమ్మె ల్యేలపై జరిగిన దాడులను నిరసిస్తూ కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆదేశాలతో కావలి ట్రంకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం టిడిపి నేతలు భారీగా తరలివచ్చి నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. నల్లబ్యాడ్జిలు ధరించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రాన్ని వుంచారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, కాకి ప్రసాద్, తటవర్తి వాసు, ఏగూరు చంద్రశేఖర్, దేవ కుమార్ మాదిగ, గుత్తికొండ కిషోర్‌బాబు, ఎస్.కె. మస్తాన్, మండవ వెంకట్రావు, మంచాల ప్రసాద్, తదితర నేతలు మాట్లాడారు. కొండెపి నియోజకవర్గ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి, సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరిలపై అసెంబ్లీలో అధికార వైసిపి ఎమ్మెల్యేలు గూండాలు మాదిరిగా దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే కళంకమని దుయ్యబట్టారు. అసెంబ్లీ చరిత్రలో ఇది చీకటి రోజు అన్నారు. ప్రజాస్వామ్య దేవాలయమైన శాసనసభలోనే జరిగిన ఈ దాడిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వైసిపి ఫ్యాక్షన్ మూకలు అసెంబ్లీలో పాల్పడిన దుశ్చర్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే బ్లాక్‌డేగా మిగిలిపోతుందన్నారు. మూడు ప్రాంతాలలో పట్టభద్రులు వైసిపిని చీకొడుతూ టిడిపి అభ్యర్థులను గెలిపించడం పట్ల ఓర్చుకోలేని వైసిపి ఎమ్మెల్యేలు తమ ఫ్యాక్షన్ బుద్దిని అసెంబ్లీలో చూపించారని దుయ్యబట్టారు. మంత్రి అంబటి రాంబాబు వీధి రౌడీకంటే ఘోరంగా ప్రవర్తించి రాజకీయాలకు తీరని కళంకం తెస్తున్నాడన్నారు. అసెంబ్లీలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న టిడిపి సభ్యులపై మంత్రి రాంబాబు వేసిన కేకలు సిగ్గు చేటన్నారు. టిడిపి వారు ఒక్కరుంటే మనం ముగ్గురం వున్నాం కొట్టండి అంటూ మంత్రి రాంబాబు వేసిన కేకలు వైసిపి పైశాచిక చేష్టలకు నిదర్శనమని దుయ్యబట్టారు. అసెంబ్లీలో జరిగిన సంఘటన ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. వైసిపి ఎమ్మెల్యేలు ఇకనైనా బుద్దిమార్చుకొని పద్దతిగా వ్యవహరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశామన్నారు. భారీ పోలీస్ బలగాల మధ్య టిడిపి నేతలు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేసిన బోగోలు తహశీల్దార్

**కావలి, మార్చి 20 ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ ఆదేశాలను బోగోలు మండల తహశీల్దార్ లెక్కచేయకుండా తమ పొలాన్ని ఆక్రమించుకున్న వారికి దొంగ రిజిస్ట్రేషన్లు చేశారని బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ తెల్లగుంట గ్రామస్తులు గడ్డం తిరుపతి, వంశీ, కుమారిలు గగ్గోలు పెట్టారు. తమ పొలం తమకు కట్టబెట్టకపోతే సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకుంటామని బాధితులు హెచ్చరికలు చేశారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధిత రైతులు పాల్గొని మాట్లాడారు. బోగోలు మండల తహశీల్దార్, రెవెన్యూ అధికారులు మా పొలాన్ని ఆక్రమించుకొని దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న బిజెపి నేత సన్నిగంటి శీనయ్యకు సహకరిస్తున్నారని వారు తెలిపారు. అల్లిమడుగు పంచాయతీ తెల్లగుంట గ్రామం సర్వే నెం.521/2లో మా తాతల కాలం నుండి పది ఎకరాల 4 సెంట్ల పొలం వుండగా దానిలో 4 ఎకరాల పొలం గడ్డం తిరుపతి పేరు మీద వుందన్నారు. అయితే మా నాన్నకు ఆరోగ్యం బాగలేక గత కొన్ని సంవత్స రాలుగా కావలి అంబేద్కర్‌నగర్ నందు గేదెలు పెట్టుకొని జీవిస్తున్నామని కుమారుడు గడ్డం వంశీ తెలిపారు. ఈ మధ్యకాలంలో తమ పొలం సాగు చేయకపోవడంతో బిజెపి నేత సన్నిగంటి శీనయ్య మా పొలాన్ని ఆక్రమించుకొని దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడన్నారు. ఈ విషయం తెలుసుకొని బోగోలు తహశీల్దార్ లక్ష్మీనారాయణను కలిసి జరిగిన అన్యాయంపై గోడు వినిపించి న్యాయం చేయాలంటూ అర్జీ ఇచ్చామన్నారు. ఈ అధికారి స్పందించకపోవడంతో సమాచార హక్కు చట్టం ప్రకారంతో గతంలో మా భూమి వివరాలు సేకరించామన్నారు. సమాచార హక్కు చట్టం వివరాల్లో తమకు 4 ఎకరాలు వున్నట్లు పొందుపర్చారన్నారు. అయినా తహశీల్దార్ లక్ష్మీనారాయణ, విఆర్వో సతీష్‌లు సహకరించకుండా మీ భూమి రెండు ఎకరాలే అంటూ కులం పేరుతో దూషిస్తున్నారన్నారు. అంతేకాకుండా మా అమ్మను ఒంటరిగా కలవాలని విఆర్వో సతీష్ ఫోన్ చేస్తున్నట్లు ఆరోపించారు. తన వద్ద వున్న డాక్యుమెంట్లు తీసుకొని స్పందన కార్యక్రమంలో న్యాయం కోసం రెండు సార్లు జిల్లా కలెక్టర్‌ను కలిశామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తహశీల్దార్‌కు ఆదేశాలు ఇచ్చారన్నారు. వారి భూమికి కొలతలు వేసి




న్యాయం చేయమని కలెక్టర్ ఆదేశించినా తహశీల్దార్ లక్ష్మీనారాయణ స్పందించడం లేదన్నారు. విఆర్వో సతీష్ మొదట మాకు న్యాయం చేస్తామని పాసు పుస్తకాలు ఇప్పిస్తామని మా అమ్మ దగ్గర 50 వేలు లంచం కూడా తీసుకున్నాడని వంశీ తెలిపారు. మా పొలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న బిజెపి నేత సన్నిగంటి శీనయ్య ఎలాంటి ప్రలోభాలకు లొంగతీశాడో తెలియదు కానీ రెవెన్యూ అధికారులు మా మాట వినకుండా దుర్భాషలాడుతున్నారన్నారు. అంతేకాకుండా ఇటీవల అమ్మనాన్నలపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి ప్రయత్నించారన్నారు. బిజెపి నేత సన్నిగంటి శీనయ్య, రెవెన్యూ అధికారుల వల్ల తమకు ప్రాణహాని వుందన్నారు. తమ కుటుంబానికి ఏమి జరిగినా వారే కారణమన్నారు. ఇప్పటికైనా బోగోలు మండల రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయకపోతే సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో శివ, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలంటూ మాదిగ సంగ్రామ యాత్ర

**రాపూరు, మార్చి20ప్రభాతవార్త** ఈ పార్లమెంటు సమావేశాలలోని ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని లేనిచో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా న్యాయ శాఖ ద్వారా తీర్పు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ మాదిగలు తలపెట్టిన మాదిగ సంగ్రామ యాత్ర సోమవారం దక్కిలిమండలం నుండి రాపూరు మండలానికి చేరుకోంది. యాత్ర చేస్తున్న సురేష్, వెంకటేశ్ టీం లకు వెంకటగిరి నియోజకవర్గయంఆర్‌పిఎస్ ఇన్‌చార్జ్ గోవింద రంగయ్య మాదిగ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. దీని కోసం మాదిగ జాతిని చైతన్యం చేస్తూ ఈ మాదిగ సంగ్రామ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్ది సంఘ నాయకుడు యం.శ్రీను, ఎస్.శ్రీను, యంఆర్‌పిఎస్ నాయకులు భాధ్‌షా, ప్రణయ్ తదితరులున్నారు.




## విద్యార్ధులకు క్రీడా సామాగ్రీ పంపిణీ

**రాపూరు, మార్చి20ప్రభాతవార్త** మాజి మంత్రి, వెంకటగిరి ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి సోమవారం రాపూరులోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలలోని విద్యార్థినీ విద్యార్దులకు క్రీడా సామాగ్రీ పంపిణీ చేయించారు. గత నెలలో రాపూరులో గ్రిగ్స్ పోటీలునిర్వహించాలని ఎమ్మెల్యే అనుకున్నారు. అయితే కోన్ని రాజకీయ సమీకరణ లతో ఈపోటీలు రద్దు అయ్యాయి. దీంతో అప్పుడుపోటీల కోసం ఆయన క్రీడా సామాగ్రిని తన సోంత నిధుల నుండి కోనుగోలు చేశారు. దీంతో పోటీలు రద్దు అయినప్పటికిక్రీడా సామాగ్రి వృదా కా రాదు అన్న తలంపుతో ఆయన రాపూరులో స్థాని కంగా వున్న నా యకులతో క్రీడా సామాగ్రిని విద్యార్దులకుఆంద జేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యా యామ ఉపా ధ్యాయులతో పాటు, వైసిపిమండల కన్వినర్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మాజీ యంపిపి ఇసళ్ళ సూర్య ప్రకాష్, వైసిపి నాయకులు కూకాటి పెంచలయ్య, గడ్డం సంజీవ రెడ్డి, మూ రంరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి తదితరులు వున్నారు.



## మధ్యహ్నా బోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

**బుచ్చి మార్చి 20 ప్రభాతవార్త** మధ్యహ్నా బోజనం పథకం నిర్వాహకులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతు సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలును మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం ఎంఇఒ కార్యాలయం వద్ద మధ్యహ్నా బోజన నిర్వాహకులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మధ్యహ్నా బోజనం నిర్వాహకుల వేతనం పెంచాలని వారు డిమాండ్ చేశారు. మధ్యహ్నన నిర్వాహకులకు గ్యాస్‌తోపాటు వంటపాత్రలు సరఫరా చేయాలని కోరారు. అందరికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు కోరారు. ఈ పథకాన్ని ప్రవేటు సంస్థలకు ఇవ్వకుండా కార్మికులు నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో అద్యక్షురాలు అన్నపూర్ణమ్మ, సిఐటియు నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గోన్నారు.

